# అభివృద్ధిని చూసి ఓటేయండి

- మరోసారి ఆశీర్వదించండి
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- పిట్లం మండలంలో ఎన్నికల ప్రచారం


చిల్లర్గిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్ షిండే

పిట్లం, నవంబర్ 20: నియోజకవర్గంలో 50 యేండ్లుగా చేయని అభివృద్ధి పనులు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ హయాంలో చేశామని జుక్కల్ బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్‌షిండే అన్నారు. ఆయన మండలంలోని సిద్దాపూర్, చిల్లర్గి, బ్రాహ్మణ్‌పల్లి, కిష్టాపూర్, అన్నారం, జగదాంబ తండా, హస్నాపూర్ గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు హన్మంత్‌షిండేకు మంగళహారతులు, భాజాభజంత్రీల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పిట్లం మండలానికి సాగునీరు అందించేందుకు 550 కోట్ల రూపాయలను సీఎం కేసీఆర్ మంజూరు చేయగా.. వాటి తో నాగమడుగు ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని వంద గ్రామాలకు బీటీరోడ్లు వేసుకున్నామన్నారు. అన్నదాతలకు రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, వృద్ధులకు ఆసరా పెన్షన్లు, ఆడపిల్ల పెండ్లికి షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల వారిని ఆదుకుంటున్నారని అన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సహా యం, ఎన్నికల అనంతరం ప్రతి ఒక్కరికీ అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం పంపిణీ చేసి ఆదుకోనున్నారని అన్నారు. ఇంతటి అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదిస్తే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. తాను నియోజకవర్గ బిడ్డను, కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇతర జిల్లాల నుంచి అభ్యర్థులను తీసుకువచ్చి పోటీలో ఉంచారన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు అన్నారం వెంకట్‌రాంరెడ్డి, వాసరి రమేశ్, విజయ్, ప్రతాప్‌రెడ్డి, అరికెల శ్రీనివాస్‌రెడ్డి, రజినీకాంత్‌రెడ్డి, సాయిరెడ్డి, బాబూసింగ్, నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, జగదీశ్, నర్సాగౌడ్, శపథంరెడ్డి, సర్పంచులు సక్రూసింగ్, రమేశ్, బీరప్ప, యశోదా దేవయ్య, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.


మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే


అన్నారం గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే

## షిండేను గెలిపించండి

### జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు


జై తెలంగాణ నినాదాలు చేస్తున్న అవుసుల తండా గిరిజనులు

నిజాంసాగర్, నవంబర్20: జుక్కల్ నియోజకవర్గంలో కొనసాగిన అభివృద్ధిని చూసి షిండేను మరోసారి ఆశీర్వదించాలని జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మహ్మద్‌నగర్ మండలంలోని దూప్‌సింగ్ తండా, నడిమితండా, కోనతండా, అవుసులతండాలలో పర్యటించిన ఆయన ఓటర్లను కోరారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి మీ కోసం సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారని, మరోసారి ఎమ్మెల్యేగా బరిలో నిలిచారని, ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకు పాలించిన ప్రభుత్వాలు జుక్కల్ నియోజకవర్గం గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అందుకే అధ్వానమైన రహదారులు, తాగునీటి ఇబ్బందులు, వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఎమ్మెల్యే హన్మంత్‌షిండే హయాంలో నియోజకవర్గంలో రహదారి లేని గ్రామం లేకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రతి పేదవాడికీ వైద్యం, విద్య అందేలా చర్యలు చేపట్టారన్నారు. హన్మంత్‌షిండేను మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, నాయకులు, సర్పంచులు చందర్, రెడ్యానాయక్, అంకితా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మైనార్టీలకు పెద్దపీట

బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు పెద్ద పీట వేస్తున్నదని, షాదీ ముబారక్ పేరుతో ఆడ బిడ్డ పెండ్లికి రూ.లక్షా116 అందజేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మైనార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి జుక్కల్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండేను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిచ్కుంద మండల నాయకులు కలీం పటేల్, అసద్‌అలీ, చావూస్, పిట్లం మండల నాయకులు కరీం, నయీం, ఇబ్రహీం, ఖుద్దూస్, మహ్మద్‌నగర్ మండల నాయకులు, సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, జునేద్, ఆషు తదితరులు పాల్గొన్నారు.

### షిండేతోనే సమగ్రాభివృద్ధి


కరపత్రాలను అందజేస్తూ.. ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

డోంగ్లీ, నవంబర్ 20: డోంగ్లీ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షిండేతోనే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి సాధ్యమని నాయకులు బస్వంత్‌రావు పాటిల్, అశోక్ పాటిల్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యకాంత్ పాటిల్, మాజీ ఎంపీటీసీ హన్మంత్‌రావు పాటిల్, బీఆర్ఎస్ నాయకులు సాయిలు, బస్వంత్ పాటిల్, మాధవ్‌రావు పాటిల్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి జోరుగా చేరికలు

ఎమ్మెల్యే హన్మంత్‌షిండే నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి పలువురు ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఎన్నికల వేళ బీఆర్ఎస్ బలం రోజురోజుకూ పెరుగుతున్నది.


ఎమ్మెల్యే షిండే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు


మల్లూర్‌లో సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి సమక్షంలో..

మద్నూర్/నిజాంసాగర్, నవంబర్ 20: మద్నూర్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వట్నాల్‌వార్ రమేశ్, మాజీ సర్పంచ్ నర్సుబాయి, మాజీ ఉపసర్పంచ్ సాయన్న బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే హన్మంత్‌షిండే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు సుమారు 50మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడులు బన్సీపటేల్, సర్పంచుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దరాస్ సురేశ్, గఫార్, సొసైటీ చైర్మన్ శ్రీనూపటేల్, సొసైటీ మాజీ చైర్మన్లు విజయ్‌కుమార్, పండిత్‌రావు, నాయకులు మొయిన్‌పటేల్, సుల్తాన్, సాయిలు, హన్మాండ్లు, నాగేశ్, సాయి, సుధీర్, రాజు, జ్ఞాను, గోపాల్, సుభాష్, గోవింద్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ మండలంలోని మల్లూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్దార్, కొడగంటి సాయిలుతోపాటు పలువురు కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గోర్గల్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. వైస్ ఎంపీపీ మనోహర్, సర్పంచ్ ఖాసీంసాబ్, నాయకులు విఠల్‌రెడ్డి, బాబూసేట్, మౌలానా తదితరులు ఉన్నారు.

## హోంమంత్రి మహమూద్ అలీకి ఘన స్వాగతం

పిట్లం, నవంబర్ 20: హోంమంత్రి మహముద్ అలీ సోమవారం పిట్లం మండలం మీదుగా వెళ్తుండగా బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, బీఆర్ఎస్ నాయకులు విజయ్, జొన్న శ్రీనివాస్‌రెడ్డి, రజినీకాంత్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఇబ్రహీం, కరీం, కుద్దూస్, జగదీశ్, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రికి స్వాగతం పలుకుతున్న నాయకులు

నమస్తే తెలంగాణ
CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.